# మన ప్రజాప్రతినిధి

దినపత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి: 2 సంచిక: 66 సోమవారం, డిసెంబర్ 30-2024, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH


## రెండవ ప్రసిద్ధి పుణ్యక్షేత్రం

# మల్లికార్జున స్వామి

మనప్రజాప్రతినిధి//అందోల్ నియోజకవర్గం: తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన కొమరవెల్లి మల్లికార్జున దేవస్థానం అతిపెద్ద ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన తరువాత మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం గడిపెద్దపూర్ గ్రామంలో గల మల్లికార్జున స్వామివారి ఈరోజు అనగా లాస్ట్ ఆదివారం కావడంతో భక్తులు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తండోప తండాలుగా తరలివచ్చారు పక్క రాష్ట్రాల నుండి కర్ణాటక ,బీదర్, మహారాష్ట్ర ,హైదరాబాద్ ,చుట్టుపక్క రాష్ట్రం నుండి భారీ ఎత్తున భక్తులు వచ్చి స్వామివారి దీవెనలు పొంది భక్తులు భక్తి శ్రద్ధతో స్వామివారిని దర్శించుకున్నారు .శివశక్తులు భారీ ఎత్తున శిగాలు ఊగుతూ పట్టం వేయడం అట్టి కార్యక్రమాలను భక్తులు శ్రద్ధతో చూడడం జరుగుతుంది.



## ఓల్డ్ కాప్రా సర్కిల్ వద్ద

# ఘోర అగ్నిప్రమాదం

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కాప్రా : కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధి లో ఓల్డ్ కాప్రా సర్కిల్ వద్ద ఉదయం నాలుగు గంటలకు ఘోర అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది వెంటనే స్థానికులు అగ్నిమాపక సిబ్బంది ఫోన్ చేయగా సంఘటన స్థలానికి చేరుకున్న కుషాయిగూడ పోలీసులు , అగ్నిమాపక సిబ్బంది వేగంగా చెలరేగుతున్న మంటలను ఆర్పడం జరిగింది సంవత్సరం కిందనే షాపు పెట్టామని అంతలోనే ఈ భారీ ప్రమాదం జరిగింది 25 లక్షల పెట్టుబడి మంటలో దగ్నమై బూడిది పాలయ్యిందని షాపూ యజమాని కొల్లా శ్రీకాంత్, మండల సుచిత్ గౌడ్ తెలపడం జరిగింది. సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు మంటలు షార్ట్ సర్క్యూట్ వల్లే జరుగుతుందని తెలిపారు



## సిఎంఆర్ఎఫ్ చెక్

# పంపిణి

మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్: ముఖ్య మంత్రి సహాయనిధి నుండి జప్తి నాచారం గ్రామానికి చెందిన ముస్త్యాల పర్శరాములు కు 60 వేల రూపాయలు మంజూరు అయ్యాయి. ఈ చెక్ ను ఆదివారం రోజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాసరి లింగారావు పార్టీ ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ లు లబ్ధిదారునికి అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఆపన్న హస్తం లాంటిది, కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదలకు అండగా వుండే పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటియుసి జిల్లా అధ్యక్షులు రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముస్త్యాల నర్సింలు, ఇందిరమ్మా కమిటీ సభ్యులు ముస్త్యాల కొమురయ్య,ముస్త్యాల కిషన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లికార్జున్, నాగరాజు, శ్రీశైలం,అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# భర్తరఫ్ చేయాలి

## అమిత్ షా ను

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి: చంద్రశేఖర్ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులుసత్తుపల్లి,డిసెంబర్ 29, మన ప్రజాప్రతినిధి న్యూస్:– వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు,వెంకటాపురం,వేంసూరు గ్రామాలలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ ఆదివారం సుడిగాలి పర్యటన చేసి కార్మికసంఘాల నేతలతో సమావేశమయ్యారు.మోడీ సర్కారు కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పోరేట్ శక్తులకు దోచి పెడుతుందన్నారు.రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ను భర్తరఫ్ చేయాలని కోరుతూ పల్లెల్లో కార్మికులు ఆందోళనలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో:– డంకర శ్రీను,దొడ్డి సత్యనారాయణ,సాధు శరత్ బాబు, జుంజునూరు తిరుపతిరావు, బొందల యాకోబు,కిన్నెర వెంకటేశ్వరరావు,మల్లూరు వెంక టేశ్వరి,కోంద్రు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## నిత్యవసర సరుకులు

# పంపిణీ



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్: –గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో వికలాంగులకు నిత్యవసర సరుకులు పంపిణీ –సంస్థ అధ్యక్షులు జాకోబ్, కాలనీ అధ్యక్షులు బూడిద వెంకటేష్ ఆధ్వర్యంలో, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28 వ డివిజన్ మదర్ థెరిస్సా కాలనీ లో గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ ప్రెసిడెంట్ జాకోబ్ ఖమ్మం వారి సహకారంతో కాలనీ అధ్యక్షులు బూడిద వెంకటేష్ ఆధ్వర్యంలోలెప్రసీ పెషేంట్లు, వృద్దులు, వికలాంగులు, వితంతువులకుసుమారు100.మంది కుటుంబాలకు 5 కేజీలు బియ్యం బ్లాంకెట్స్ శారీస్. బట్టలు పంపిణి చేయడం జరిగిందిఈకార్యక్రమంలో స్లాప్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం రమేష్, సంస్థ సిబ్బంది చంద్రశేఖర్, కె అనసూయ,గంగాధర్, సుజాత, రవి, శారద, మల్లయ్య, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## భూమ్ముండేశ్వర ద్వితీయ

# వార్షికోత్సవం



మనప్రజాప్రతినిధి//నారాయణఖేడ్: నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని భూమ్గొండేశ్వర ద్వితీయ వార్షిక మహెూత్సవ కార్యక్రమానికి హాజరై భూమ్గొండేశ్వర విగ్రహానికి పూలమాలవేసి కురుమ సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి వారితో పాటు కురుమ సంఘం తాలూకా అధ్యక్షులు ప్రభాకర్ కురుమ.బాపు మల్ శెట్టి యాదవ్ గొర్రె పెంపకం దారుల రాష్ట్ర అధ్యక్షులు. డోర్ సంగన్న న్యాయవాది. సంజు పటేల్ మాజీ సర్పంచ్. లక్ష్మి పైడిపల్లి మాజీ సర్పంచ్.నరేష్ యాదవ్. నగేష్ యాదవ్. నర్సిములు . గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయానికి విరాళం

మనప్రజాపతినిధి//నాగలిగిద్ద : నారాయణఖేడ్ నియోజకవర్గం నాగలగిద్ద మండల్ పరిధిలో నీ మావి నెల్లి గ్రామంలో నూతనంగా నిర్మస్తున్న శ్రీ చెన్న బసవేశ్వర్ ఆలయానికి ఆదివారం విచ్చేసిన మహేష్ షట్కార్ శ్రీ చెన్న బసవేశ్వర్ దర్శించుకుని ఆలయ అభివృద్ధి కి.1.11..111 ఒక లక్ష పద కొండు వేలు ఒక్క ఒక 100 రూపాయలు వీరళం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామపద్దలు తదితరులు.



# ఆశయ సాధనకు కృషి చేయాలి

మనప్రజాప్రతినిధి//సత్తుపల్లి: స్వామి వినిచలానంద మహారాజ్ ముగిసిన తెలుగు రాష్ట్రాల స్థాయి బావ ప్రచార పరిషత్ మహాసభలతెలుగు రాష్ట్రాల నుంచి హాజరైన భక్తులువివేకానంద హ్యూమన్ ఎక్సెన్స్ భవనం ప్రారంభం వేదాలు ,ఉపనిషత్తులు, పురాణాల విలువలను మూర్తి త్రయం ఆచరించి చూపారు.సహనం, పవిత్రత ,త్యాగం , వినయ శీలత కలిగినశ్రీరామకృష్ణ , శారదా మాత, వివేకానంద( మూర్తి త్రయం)ోధనలు నేటి భక్తులకు స్ఫూర్తిదాయకం కావాలని విజయవాడ రామకృష్ణ మిషన్ నిర్వాహకులు స్వామి వినిత్ చలానంద మహారాజ్ అన్నారు. రామకృష్ణ -వివేకానంద భావ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సత్తుపల్లిలో తెలుగు రాష్ట్రాల స్థాయిలో రెండు రోజులు పాటు అత్యంత వైభవంగా జరిగిన 6వ భక్త సమ్మేళనం ఆదివారం ముగిసింది. తెలుగు రాష్ట్రాలలో వివిధ ప్రాంతాలకు చెందిన రామకృష్ణ మిషన్ స్వామీజీలు, మాతాజీలు, రామకృష్ణ- వివేకానంద సేవా సమితి బాధ్యులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి 15 మంది రామకృష్ణ మఠం స్వామీజీలు, మాతాజీల ఆధ్యాత్మిక



ప్రవచనాలు, సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను లోచింపజేశారు. ఆదివారం వినిచలానంద మహారాజ్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ మూర్తిత్రయం ఆశయ సాధన కృషి చేయాలని కోరారు.సమాజ సేవ చేయాలిభక్తులు సేవాతత్వం అలవర్చుకోవాలని, తమతో పాటు సమాజ సేవను సంఘటితంగా చేయాలని రామకృష్ణ మఠం హైదరాబాద్ నిర్వాహకులు యోగిశానంద మహారాజ్ పిలుపునిచ్చారు. శ్రీరామకృష్ణ , ఇక వివేకా నందులవారు క్రిస్టియన్, ముస్లిం మతాలను కూడా సాధన చేసి అనేక ఆధ్యాత్మిక విషయాలు తెలుసుకోవడం జరిగింది అన్నారు. ఆధ్యాత్మిక సంపదను భూతులను ప్రజలకు పంచి పెట్టాలని రామకృష్ణ- వివేకానంద సేవా సమితి నిర్వాహకులకు సూచించారుమాతృత్వం నిస్వార్థానికి మారుపేరు గుంటూరు శారద మఠం నిర్వాహకరాలు త్యాగనిస్ట ప్రాణ మాతాజీ మాతృత్వం నిస్వార్థానికి మారుపేరు అని పేర్కొన్నారు. స్త్రీలను గౌరవించిన దేశం ఉన్నత స్థాయికి ొతుందన్నారు.సనాతన ధర్మాన్ని ఆచరణలో చూపిన ఘనత స్త్రీలదే అని వివరించారు."నేనే సీతను" అనే అంశంపై ఆమె ప్రసంగించారు. బాధలను సహిస్తూ ,అనుక్షణం క్షమిస్తూ పవిత్రతకు ప్రతి రూపంగా నిలిచిన సీతాదేవి భారతీయ స్త్రీలకు ొకమన్నారు.యుగపురుషుని ఆశయ సాధనకు కృషి చేయాలి భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ దేశాలకు చాటినస్వామి వివేకానంద ఆశయ సాధన యువతతోనే సాధ్యమని హైదరాబాద్ మఠం నిర్వాహకులు స్వామి పూజ నంద మహారాజ్ అన్నారు." శ్రీ రామకృష్ణ -వివేకానంద బోధనలు నేటి సమాజాన్ని ఆవశ్యకత" అనే అంశంపై ఆయన ట్లాడారు. యువత సృజనాత్మక దృష్టితో ముందుకు సాగుతూ, సేవా భావం, వినయ విధేయతలు అలవర్చుకోవాలని సూచించారు.



సేవకునిగా ఉంటేనే యోగ్యత లభిస్తుంది అన్నారు.హ్యూమన్ ఎక్సలెన్సీ భవనం ప్రారంభం. సత్తుపల్లి పట్టణ శివారులోస్వామి వివేకానంద ప్రాంగణంలో 30 లక్షలతో నిర్మించిన హ్యూమన్ ఎక్సెన్సీ భవనాన్ని తెలుగు రాష్ట్రాలకు చెందిన రామకృష్ణ మిషన్ స్వామీజీలతో ప్రారంభించారు.అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఈ సందర్భంగా రామకృష్ణ మఠం భక్తులు, కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. వివేకానంద విజయం బుర్రకథ ప్రదర్శన, భజనలు , సంగీత విభావరి, స్వామీజీల వేద పఠణం , లఘు నాటికలు భక్తులను అలరించాయి.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు చెందిన స్వామీజీలు , భక్తులు, రామకృష్ణ మఠం నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారిలోస్వామి బోధమయానంద .అధ్యక్షులు, రామకృష్ణ మఠం, హైదరాబాద్. స్వామి కంటానంద, రామకృష్ణ మిషన్, (విజయవాడ),స్వామి సుకృతానంద మహారాజ్ .రామకృష్ణ మిషన్, (తిరుపతి),స్వామి ఎగిశానంద్ మహారాజ్. రామకృష్ణ మఠం ,(హైదరాబాద్), స్వామి సేవానంద్ మహారాజ్ ,రామకృష్ణ మిషన్,( రాజమండ్రి),స్వామి పూజ నంద జీ మహారాజ్,( హైదరాబాద్), స్వామి సన్నివాసానంద మహారాజ్, రామకృష్ణ మిషన్, (కడప), సత్య ప్రసాద్, సత్య చైతన్య, ప్రసాద్ తదితరులు ప్రసంగించారు సత్తుపల్లి పట్నంలోని స్వచ్ఛంద సంస్థలు, ఆధ్యాత్మిక సంస్థలు, ప్రైవేట్ విద్యాసంస్థల ఉపాధ్యాయులు, యాజమాన్యాల వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మగతనం లేదంటూ భార్యా భర్తలకు విడాకులు

మణుగూరు//మనప్రజాప్రతినిధి: మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం పరామర్శించిన కూరపాటి మగతనం లేదంటూ నింద వేసి ఖాళీ బాండు పత్రాలపై సంతకాలు చేయించుకుని భార్యాభర్తలకు విడాకులు ఇచ్చిన సంఘటనలో భర్త మిరియాల రమేష్ కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకుని ప్రాణాపాయ స్థితిలో హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడు కోమాలో ఉన్నాడని సమాచారం. వివరాల్లోకి వెళితే మణుగూరు మండలం చెరువు ముందు సింగారం గ్రామానికి చెందిన మిరియాల అంజమ్మ అంజయ్య దంపతులకు మిరియాల రమేష్ కుమారుడు. మిరియాల రమేష్ ను మండపాక గ్రామం వాజేడు మండలానికి చెందిన పర్వతం వెంకన్న రమణమ్మ దంపతుల కుమార్తె పర్వతం రమ్యను ఇచ్చి పెద్దలు రెండేళ్ల క్రితం వివాహం జరిపించారు .ఈ సంవత్సరం 8 నెలల క్రితం పర్వతం రమ్య ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఆమె తల్లిదండ్రుల వద్దకు మండపాక వెళ్లిపోయింది డిసెంబర్ 11 వ తారీఖున



వాజేడు మండలం మండపాక వెళ్ళి తన కొడుకు కోడలు కాపురం చక్క బెట్టమని వేడుకుంటే పెద్దమనుషులు పంచాయితీ పెట్టి కాపురాన్ని చక్కబెడదామని పిలిపించి మిరియాల రమేష్ ను నీకు మగతనం లేదు నువ్వు కాపురానికి పనికిరావు అని అవమానించి ఖాళీబాండు పేపర్ల పైన సంతకాలు చేయించుకున్నారు.మరో ఆరు లక్షల రూపాయలు చెల్లించాలని బలవంతంగా సంతకాలు చేయించారు 1. చెరువు ముందు సింగారం గ్రామం మణుగూరు మండలానికి చెందిన మిర్యాల బంగారి2. మండపాక గ్రామం వాజేడు మండలానికి చెందిన పర్వతం రాములు 3. పర్వతం లక్ష్మయ్య 4.పర్వతం వెంకన్న 5.పర్వతం రమణమ్మ6. పర్వతం రమ్య7. పోవనం కృష్ణ 8. పోవనం ముత్యాలు 9.రెవెల్లె రాజు 10.మిరియాల మొగిలయ్య 11.పర్వతం రాజేందర్ 12.పర్వతం సారయ్య 12.మిరియాల మురళి తదితర వ్యక్తులు పంచాయతీ పెట్టి మిరియాల రమేష్ ను సంసారానికి పనికిరాడని, పెద్ద మనుషులు చెప్పినట్లు విని రెండున్నర లక్షల రూపాయలు చెల్లించాలని బలవంతంగా కట్టించారు,మిగతా డబ్బులు ఖాళీ బాండ్ పేపర్లపై సంతకాలు తీసుకుని మేము చెప్పిందే వేదం మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు నువ్వు ఏం పీక్కుంటావో పీక్కో అంటూ మిరియాల రమేష్ ను వేదించారు. బెదిరించారు.తీవ్ర మనస్థాపానికి గురైన మిర్యాల రమేష్ ఈనెల 13వ తేదీన కలుపు మందు తాగి ఆత్మహత్యకు పూనుకున్నాడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న మిర్యాల రమేష్ ను హుటాహుటిన వరంగల్లోని ఆసుపత్రికి తరలించారు అక్కడినుండి మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం మిరియాల రమేష్ కోమాలో ఉన్నాడు తన కుమారుడు ఆత్మహత్యా ప్రయత్నం చేసుకోవడానికి కారకులైనటువంటి పంచాయతీ చేసినటువంటి పై వ్యక్తులను చట్ట ప్రకారం విచారణ జరిపి శిక్షించి తమకు న్యాయం చేయాలని మిరియాల రమేష్ తల్లి మిరియాల అంజమ్మ వాజేడు పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు .హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మిరియాల రమేష్ ను సామాన్య బాధితుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూరపాటి నాగేశ్వరరావు ఆదివారం గాంధీ ఆసుపత్రికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మిరియాల రమేష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. భార్యాభర్త ల కాపురం చక్క పెడతామని పంచాయతీకి పిలిపించి ఆటవికంగా అన్యాయంగా అవమానించి బలవంతంగా ఖాళీ బాండ్ పేపర్లపై సంతకాలు తీసుకున్నటువంటి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సామాన్య బాధితుల సేవా సంఘం అధ్యక్షుడు కూరపాటి నాగేశ్వరరావు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# పడిపూజ మహోత్సవం



మనప్రజాప్రతినిధి //జవహర్ నగర్: జవహర్ నగర్ డిప్యూటీ మేయర్ దంపతులు రెడ్డి శెట్టి నాగరాణి శ్రీనివాస్ గుప్తా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాలాజీ నగర్ లో రంగా శ్రీమన్నారాయణ గురు స్వామి నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ హరిహరన్ గురు స్వామి ఆధ్వర్యంలో అభిషేకాలు అష్టోత్తరాలు భజన సంకీర్తనలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా వారి సతీమణి నాగరాణి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ భగవంతుడి ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు భక్తులు బంధుమిత్రులు ప్రజా ప్రతినిధులు కార్పొరేటర్ గొడుగు వేణు, రెడ్డి శెట్టి మహేష్ గుప్తా, సుధాకర్ గౌడ్ గురు స్వామి,స్థానిక కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు మహిళ నాయకులు పాల్గొని అయ్యప్ప స్వామిని మనసారా స్మరించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

# చిన్ననాటి జ్ఞాపకాలు... ఆత్మీయ పలకరింపులు

మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్: ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనంసంబరంగా సాగిన వేడుకలు దుద్దెడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకొని పదిహేనేళ్ల జీవిత ప్రయాణం తర్వాత 2008-09 బ్యాచ్ కి చెందిన విద్యార్థులు ఆదివారం కలుసుకొని ఆత్మీయ పలకరింపులు, ఆనందోత్సాహాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. 10వ తరగతి పూర్తి చేసి 15 ఏళ్లయినా సందర్భంగా సంబరాలు చేసుకొని విద్య నేర్పిన గురువులకి సన్మానం చేసి గౌరవించుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు గాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, వెంకట కృష్ణ శర్మ, గోనె రమేశ్ లు మాట్లాడుతూ.. 15 సంవత్సరాల తర్వాత తమను పిలిచి నాటి జ్ఞాపకాలను గుర్తు చేయడం, ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండడంలో చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు విద్యాబోధన చేసి వారిని సన్మార్గంలో నడిపించడానికి కృషి చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులు అందరూ కలిసి తమ గురువులను గౌరవించి శాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపకాలను అందజేశారు. పూర్వ విద్యార్థులు దాదాపు 15 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో చేసిన చిలిపి అల్లరి పనులను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహబూబ్ అలీ, విజయ భాస్కర్, మానయ్య, చంద్ర శేఖర్, బాల ప్రసాద్, విజయ భాస్కర్, బాల శ్రీను, కిషన్, రహీం, పూలమ్మ, ఉమా రాణి, అనిత, అరుణోదయ తో పాటు సుమారు100 మంది కి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.







# కార్మిక నేత బాజీ మృతి



సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి: హమాలీ కార్మికుల ఘోషపై పోరు సలిపిన యోధుడు: మోరంపూడి పాండు రంగారావు(సీపీఎం జిల్లా కమిటి సభ్యులు)ప్రజల కోసం రణం చేసినసైనికులు ఎల్లప్పుడూ జీవించే వుంటారు: జాజిరి శ్రీనివాస్ సీపీఎం జిల్లా కమిటి సభ్యులుబాజీ భౌతిక కాయంపై ఎర్ర జెండా కప్పిన నేతలు సత్తుపల్లి పట్టణంలో షాపింగ్ హమాలీ,సివిల్ సప్లై హమాలీ సంఘం నేతగా ఉత్తమ కార్మికుడిగా మంచి పేరు తెచ్చుకున్న సీఐటీయూ నేత షేక్ భాజీ ఆదివారం తెల్లవారు జామున గుండె నొప్పి సంభవించి హఠాన్మరణం చెందారు. అట్టి విషయం తెలుసుకున్న సీఐటీయూ రాష్ట్ర సీనియర్ నేత బండి రఘుపతిరెడ్డి,సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు కొ లికపోగు సర్వేశ్వరరావు, సీపీఎం జిల్లా కమిటి సభ్యులు మోరంపూడి పాండు రంగారావు,జాజిరి శ్రీనివాస్ లు హుటా హుటీన బాజీ గృహం వద్దకు చేరుకొని ఘనంగా నివాళులర్పించారు. ముందుగా రఘుపతిరెడ్డి బాజీ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ బాజీ మృతి పట్టణ హమాలీ కార్మికుల కార్మి కోద్యమానికి తీరని లోటన్నారు. అనంతరం మోరంపూడి పాండు రంగారావు ఎర్ర గుడ్డ కప్పి మాట్లాడుతూ హమాలీ కార్మికుల ఘోషపై సీఐటీయూ ఆధ్వర్యంలో అలుపెరగని పోరు సలిపిన యోధుడు బాజీ అని అన్నారు. జాజిరి శ్రీనివాస్ సీపీఎం జెండా కప్పి నివాళి అర్పించి మాట్లాడుతూ ప్రజల కోసం సమాజంలో రణం చేసిన సైనికులు కామ్రేడ్లు ప్రజల గుండెలలో ఎల్లప్పుడూ జీవించే వుంటారని అన్నారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ,సీఐటీయూ కుటుంబానికి అండగా ఉంటుందని కొలికపోగు సర్వేశ్వరరావు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో:- రైతు సంఘం ల్లా నేతరావులరాజబాబు,హమాలీలువలీ,సైదా,వెంకటేశ్వరరావు,బడేమియా,జిలానీ,బుడే,చంద్రం,నభి,రాము,అర్జున్,రా%శీ %బాబు,కోటయ్య,మారేశ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా

మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా: పులివర్తి నాని, చంద్రగిరి ఎమ్మెల్యే ఎన్నికలకు ముందు చంద్రగిరిలో నిరుద్యోగుల సమస్య తీరుస్తామని హామీ ఇచ్చాం ఇచ్చిన హామీ మేరకు జాబ్ మేళా నిర్వహిస్తున్నాం యువతకు ఉద్యోగాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది వివిధ కంపెనీలలో ఉన్న 1200 ఖాళీ పోస్టుల భర్తీకి మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నాం జనవరి 3వ తేది నారావారి పల్లెలోని టీటీడీ కల్యాణ మండపంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నాం ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో 20కిపైగా కంపెనీలతో





మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నాం నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి 5వ తరగతి నుంచి బిటెక్ ఎంబీఏ చేసిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నాం39 గ్రామాలకు రోడ్ల సమస్య ఉంది రోజుల్లో 100శాతం సీసీ రోడ్లు కలిగిన నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తాం గంజాయి నిర్మూలనకు పూర్తి స్థాయిలో కలసికట్టుగా కృషి చేద్దాం ప్రతిపక్షం మాటలు పట్టించుకోం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్నాను

## కార్మికులకు ఇచ్చిన హామీలు
# నెరవేర్చండి సారు...

మనప్రజాప్రతినిధి//చిత్తూరు జిల్లా:ఎన్నికల సందర్భంగా కార్మిక వర్గానికి పేదలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలి స్కీం కార్మికులకు కనీస వేతనాలు, సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయండి ఏ ఐ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగ సుబ్బారెడ్డి రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డిడిమాండ్ఈరోజు చిత్తూరు



జిల్లా సమితి సమావేశం ప్రభావతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న రాష్ట్ర నాయకులు నాగా సుబ్బారెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు ముందుగా అంగన్వాడి సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆశా కార్మికులకు జీతా పెంచుతామని ప్రకటించి ఇప్పటివరకు స్పందించలేదు. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గాన్ని నిరుశ పరుస్తూ కనీసం వేతనాలు అమలుపరచకుండా నిర్లక్ష్యం వహించడానికి తీవ్రంగా



ఖండిస్తున్నాము. ఈరోజు అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర కూటమి ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరసు సమస్యలు పరిష్కరించకుండా కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్నారు ,రైతంగం సమస్యలు పరిష్కరించాలని ఢిల్లీలో పోరాటం చేస్తున్న రైతులపై కేంద్ర ప్రభుత్వ జరిపిన దాస్టికాన్ని తీవ్రంగా ఏఐటియుసి ఖండిస్తున్నది . చిత్తూరు జిల్లాలో ఉన్న కార్మిక వర్గానికి అండగా సిఐటిసి ముందుండి పోరాట నిర్వహించి కార్మిక సమస్యల్లో పరిష్కరించడంలో ముందుండాలని చిత్తూరు జిల్లా ఏఐటియుసి బలపడాలని పిలువనియడం. జరిగింది.

# పూర్వ విద్యార్థుల 5వ ఆత్మీయ సమ్మేళనం

మనప్రజాప్రతినిధి//మద్దూరు డిసెంబర్ 29:నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1993-1994 బ్యాచ్ పూర్వ విద్యార్థుల 5వ ఆత్మీయ సమ్మేళనం దామరగిద్ద మండలం లోకుర్తి గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. 30వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఒకరికొకరు ఆత్మీయ ఆలింగణం చేసుకున్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ నేటి సమాజంలో మన తోటి పూర్వ విద్యార్థులకు ఎలాంటి కష్టాలు వచ్చినా తోడుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆనందోస్తాలతో సంస్కృత కార్యక్రమాలతో ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ముందుగా 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.




# పేద విద్యార్థులకు స్కాలర్షిప్ పంపిణి

మనప్రజాప్రతినిధి//విశాఖపట్నం : సోషల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ తిరుపతి వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నటువంటి బ్యాక్ టూ స్కూల్ స్కాలర్షిప్ కార్యక్రమం ఈ సంవత్సరం విశాఖపట్నం లో ఉన్న 15 మంది విద్యార్థులకు 3 లక్షల రూపాయలు స్కాలర్షిప్ అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మహిళా విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ మాధవి రొక్కం, మోహన్ ,డాక్టర్ శశి ప్రభా అనిత గారు రొక్కం ఫ్యామిలీ మెంబర్స్ అందరూ మరియు పిల్లలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు అలాగే ఈ కార్యక్రమంలో సిర్డ్స్ సంస్థ సెక్రటరీ మరుపూరు హేమ శేఖర్ గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ నందు 150 మంది విద్యార్థులకు బాక్ టూ స్కూల్ కార్యక్రమం స్కాలర్షిప్ ఇవ్వడం జరుగుతుందని అదేవిధంగా ఈ సంవత్సరం విశాఖపట్నంలో చదువుతున్నటువంటి 15 మంది విద్యార్థులకు 3 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది దీనికి సహకరించినటువంటి దాతలు అనుశ్రుతి గారికి మనీష్ ధన్యవాదాలు తెలియజేశారు

